ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 347 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 25 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఎల్ఆర్ఎస్ గడువు
# పొడిగించేది లేదు



### నెలాఖరు వరకు 25 శాతం రాయితీతో అమలు
### త్వరలోనే భూముల విలువ పెంపు
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం):** ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ– సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు ..మిగతా 2లో



## కాంగ్రెస్ అగ్రనేతలతో
# తెలంగాణ నేతల భేటీ

### మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ
### సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక

**న్యూఢిల్లీ, మార్చి 24 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷–రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు ..మిగతా 2లో

## పల్లెల్లో
# పడకేసిన పాలన

### సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
### పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు



**హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ..మిగతా 2లో

## పోలీసుల విచారణకు హాజరైన
# యాంకర్ శ్యామల



**హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం):** బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.



## జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని స్పీకర్‌కు
# బీఆర్ఎస్ వినతి

**హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం):** సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు
# షెడ్యూల్ విడుదల

### ఏప్రిల్ 23న పోలింగ్..
### 25న ఫలితాలు



**హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## తిరుమలలో నేడు
# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి

**తిరుమల మార్చి 24 (ప్రభాత ఉదయం):** తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. పర్వదినాలు, ఉత్సవలకు ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోది. ఈ క్రమంలో ఉగాదికి ముందు ..మిగతా 2లో





మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## వనపర్తి జిల్లా మున్సిపల్ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచుల ధర్నా

### గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లుల చెల్లింపుల పట్ల సర్కారు మొండి వైఖరి తగదు: మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు

కొత్తకోట, మార్చి 24(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ చౌరస్తాలో బిల్లుల చెల్లింపు పై సోమవారం మాజీ సర్పంచులు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు మాట్లాడుతూ సర్కార్ మొండివైఖరి వీడి బిల్లులను చెల్లించాలని హితవు పలికారు. అక్రమ అరెస్టులను ఆపాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం ఎక్కడికక్కడ పడకేసిందని తెలిపారు. బిల్లుల చెల్లింపు జాప్యానికి నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## కుల గణన సర్వే డబ్బులు అంగన్వాడీ టీచర్స్‌లకు వెంటనే చెల్లించాలి

### మూసాపేట సర్కిల్ కమిషనర్ వంశీ కృష్ణ కీ వినతిపత్రం అందించిన సీఐటీయూ

కూకట్‌పల్లి, మార్చి 24 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని అంగన్వాడీ టీచర్స్ లకు కులగణన సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వకపోవడం బాధాకరం అని సీఐటీయూ నాయకులు ఎం. శంకర్ అన్నారు. సోమవారం మూసాపేట సర్కిల్ కమిషనర్ వంశీ కృష్ణ కీ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేసిన అంగన్వాడీ టీచర్స్ లకు వెంటనే ఇవ్వాలని కోరారు. సర్వే చేసిన ఇతరులకు డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్ లకు పెండింగ్ లో పెట్టడం బాధాకరం అని అన్నారు. వెంటనే చెల్లించాలి లేని పక్షం లో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ధర్మ రావు, అంగన్వాడీ టీచర్స్, యూనియన్ నాయకురాలు సంగీత, టీచర్స్ శశికల, వాజిదా, పుష్ప, సావిత్రి, పద్మ, చందాన, జె.కవిత, ఎం. కవిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం నాడు ఆలయశుద్ధ ఇచేపడతారు. సుగంధ ద్రవ్యాలతో స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తారు. స్వామివారి ఆలయంలో ఈ నెల 30న ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబోతున్నారు. మంగళవారంఉదయం 6 నుంచి11 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి, సుగంధ ద్రవ్యాలు తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఇందులో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొంటారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 25న మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలియచేసింది. ఆలయశుద్ధి తరవాతనే భక్తుకు దర్శనం కల్పిస్తారు. ఈ మేరకు టిటిడి వెల్లడించింది.

## పల్లెల్లో పడేకేసిన పాలన

మొదటి పేజీ తరువాయి...

ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

మొదటి పేజీ తరువాయి...

వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశా లున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

మొదటి పేజీ తరువాయి...

సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

## భారత రాజ్యాంగం యొక్క విలువలను ప్రతి ఒక్కరు నిలబెట్టాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి
### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




కూకట్‌పల్లి, మార్చి 24 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తనవంతు కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మన రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డివిజన్ వారిగా చేపట్టే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమం గురించి సోమవారం బాలానగర్ లోని సామ్రాట్ హోటల్ లో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం తరపున కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు రాహుల్ గాంధీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనేది సమానత్వం, న్యాయం, భారత రాజ్యాంగం యొక్క విలువలను నిలబెట్టడానికి అని రాజ్యాంగ సూత్రాలను బలోపేతం చేయడానికి మనం కలిసి పని చేయాలి అని తెలిపారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు, కార్యకర్తలు డివిజన్ల వారిగా ప్రచారం చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు, మాజీ ఎమ్మెల్యే లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, డివిజన్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు

### విశిష్ట దాతగా లంగటి మురళీధర్ రెడ్డి



కొత్తకోట, మార్చి 24(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి పాలెం గ్రామానికి చెందిన ఎల్.రాం రెడ్డి ( మాజీ సర్పంచ్ ) కుమారుడు ప్రముఖ కాంట్రాక్టర్ ఎల్. సరిత మురళీధర్ రెడ్డి దంపతులు ఆలయ నిర్మాణానికి విశిష్ట దాతలుగా 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించి ధన్యవాదములు తెలిపి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప సేవాసమితి సభ్యులు గోపాలకృష్ణ గురుస్వామి , ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , బలిజ లింగేశ్వర్ , విశ్వనాథం గంగాధర్ , వేముల సుధాకర్ రెడ్డి , గుంత మణిదీప్ , దంతనూర్ రాజశేఖర్ , విశ్వనాథం సాయి , నరేష్ సాగర్ , బీజ మహేష్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , రాజవర్ధన్ రెడ్డి , రవి రెడ్డి , వేముల సంతోష్ రెడ్డి , ఎల్ల రెడ్డి , వైఎస్ రాజశేఖర్ , భాస్కర్ , ఆర్ ఆర్ ఆర్ రఘునాథ్ రెడ్డి , కిట్టు యాదవ్ , కృష్ణ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎంపీ రవిచంద్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి

శంషాబాద్, మార్చ్ 24( ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లి ప్లే గ్రౌండ్లో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ను రాజ్యసభ సభ్యుడు వద్ది రవిచంద్ర సోమ వారం ప్రారంభించారు. ద తెలంగాణ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ అధ్యకుడు,తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లి పురం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టోర్నమెంట్ను టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అండర్ 17 ,. 6 వన్డే సిరీస్ మ్యాచ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంటులో లో అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ, తెలంగాణ రూరల్ రైజర్స్, తెలంగాణ రూరల్ పాంథర్స్ , తెలంగాణ రూరల్ వారియర్స్ మొత్తం నాలుగు జట్లు తలపడనున్నాయి.. ఈనెల 31 వ తేదీ వరకు ఈ మ్యాచ్ లు కొనసాగనున్నాయి కార్యక్రమంలో అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ అరుణ్ కొలిపాక. తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే జిఎంఆర్‌కు సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కొత్తకోట సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, మార్చి 24(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం అభివృద్ధి కొరకై దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి కొత్తకోట పట్టణ కాంగ్రెస్ నాయకులు వివిధ అంశాల అభివృద్ధిపై వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తకోట ను రెవిన్యూ డివిజంగా ఏర్పాటు , చెనిగే చెరువు కట్ట నిర్మాణం కట్ట వెడల్పు చేయుట దేవాలయం వరకు మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి పరచడం, మున్సిపాలిటీ భవనం నిర్మాణం చేయుట , డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి కొత్తకోట ను విద్యాపరంగా అభివృద్ధి , బిసి హాస్టల్ భవనం నిర్మాణం చేయుట కొరకై నిధులు మంజూరు, గెస్ట్ హౌస్ నిర్మాణం చేయుట , టెక్కలయ్య దర్గా దగ్గర డొంగ నిర్మాణం చేపట్టి రైతులకు సహాయపడటం కొరకై, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయడం, కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్చి డయాలసిస్ ఏర్పాటు , ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల ఏర్పాటు , ఇతర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులకు హాస్టల్ , కొత్తకోటలో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేయుట , కొత్తకోట పట్టణంలో అద్దెలో నడుస్తున్న అంగన్ వాడి సెంటర్ల భవనములు నిర్మాణం చేపట్టడం, తదితర అంశాలపై ఎమ్మెల్యే జిఎం ఆర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కొత్తకోట మున్సిపాలిటీకి, మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయగలరని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఎన్. జె బోయోజ్, కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పి జె బాబు,పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిపి రాము సాగర్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎం ఏ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

### భక్తులు భారీగా తరలి రావాలి

శంషాబాద్. మార్చ్ 24(ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని కుమ్మరి బస్సులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారు స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని దేవాలయ భక్తమండలి సభ్యులు కోరారు. కుమ్మరి బస్సులో వెలసి ఉన్న శ్రీ శాంభవి సమేత స్ఫటిక శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు వారు ప్రకటించారు. మూడు రోజుల పాటు జరిగే అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఘన్ శ్యామ్ పటేల్. సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లైటింగ్ అలంకరణ అనిల్ లకుటియా. కిషన్ అగర్వాల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# దైవ సేవకులు రెవరెండ్ పాల్ రెడ్డి గుండెపోటుతో మృతి



రెవరెండ్ పాల్ రెడ్డి..



నివాళులు అర్పిస్తున్న రెవరెండ్ కె సుందర్ పాల్ తదితరులు..





సమాధి కార్యక్రమాలలో పాల్గొన్న పాస్టర్లు..

శంషాబాద్, మార్చి 24(ప్రభాత ఉదయం): శంషాబాద్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు, రాయన్నగూడ గ్రామంలో సేవ చేస్తున్న రెవరెండ్ పాల్ రెడ్డి (57) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయన మరణ వార్త గురించి తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేట్, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు చెందిన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, వివిధ సంఘాల పాస్టర్లు శంషాబాద్ లోని ఎయిర్ పోర్టు కాలనీలో గల రెవరెండ్ పాల్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. పాల్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. పాల్ రెడ్డి నిస్వార్థంగా యేసయ్య సేవ జరిగించారని గుర్తు చేసుకున్నారు. యేసయ్య సేవలో పాల్ రెడ్డి నిక్కచ్చిగా ఉండేవారన్నారు. ఇటీవల కాలంలో రాయన్న గూడ లో చర్చ్ విషయం లో ఎన్నో అభ్యంతరాలు వచ్చినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. అందుకు బాలాపూర్ కు చెందిన బ్రదర్ సాయిలు ఎంతగానో సహకారం అందచేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన సేవ వర్ధిల్లాలని ప్రార్థించారు. సమాధి కార్యక్రమాలలో రాయన్న గూడ ఎర్మోన్ చర్చ్ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. సమాధి కార్యక్రమాలు రెవరెండ్ స్తుతి కుమార్ ఆద్వర్యంలో జరిగాయి. సమాది కార్యక్రమాలను రెవరెండ్ కె సుందర్ పాల్ నిర్వహించగా, రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్ వాక్యం వివారించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ లీడర్ బ్రదర్ సాయిలు, రాజేంద్రనగర్, శంషాబాద్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ జోసెఫ్ చావ్లా, రెవరెండ్ సేతు సురేందర్, రెవరెండ్ గ్లోరీ బాబు, రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్, పాస్టర్ ప్రకాశం, నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు రెవరెండ్ ఈ మనోహరం, రెవరెండ్ జే పీ పాల్, రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెండ్ రాజా రాం, రెవరెండ్ ప్రణీత్ బాబు, పాస్టర్ లీనా కుమారి, రెవరెండ్ గుంటి దానియేలు, రెవరెండ్ కృష్టాపర్, రెవరెండ్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ సీ హెచ్ దినకర్, రెవరెండ్ భాస్కర్, పాస్టర్ రాజు, పాస్టర్ జాన్సన్, పాస్టర్ థామస్, పాస్టర్ జాన్,పాస్టర్ గిద్యోన్, పాస్టర్ కుమార్ నాయక్, పాస్టర్ కృపా పాల్, పాస్టర్ లీలమ్మ, పాస్టర్ నరేందర్, బ్రదర్ అప్పా రెడ్డి గూడెం భీమయ్య దానియేలు లు పాల్గొన్నారు.

**ఈ నెల 31న జ్ఞాపకార్థ కూడిక :**

ఈ నెల 31న రాయన్న గూడ చర్చిలో ఉదయం 10 గంటలకు రెవరెండ్ పాల్ రెడ్డి జ్ఞాపకార్థ కూడిక నిర్వహించడం జరుగుతుందని చర్చి సభ్యులు తెలిపారు.



ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌ను కలసి వినతి పత్రం అందచేస్తున్న బీజేవైఎం నాయకుడు సూరెడ్డి వినయ్ రెడ్డి

## గగన్ పహాడ్‌లో రోడ్లు వేయండి


బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం): గగన్ పహాడ్ లో రోడ్లు వేయాలని, శివరాంపల్లి లో వాటర్ పైప్ లైన్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరుతు భారతీయ జనతా యువమోర్చా రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ను కలసి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. గగన్ పహాడ్‌లో రోడ్లు బాగా లేవని అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించినా, పట్టించు కోవడం లేదన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఒక సారి పర్యటించి పనులు జరుగేటట్లు చూడాలన్నారు. శివరాంపల్లి లో 10 నెలలుగా జరుగుతున్న వాటర్ పైప్ లైన్పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ ను కలసిని వారిలో నాయకులు రాహుల్ రెడ్డి , మాగని శివకుమార్ తదితరులున్నారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను కలిసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పూలే జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచించారు. సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్, ప్రధాన కార్యదర్శి మ ముదుమాల శ్రీకాంత్ ఆద్వర్యంలో కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను సోమవారం మర్యాదపూర్వకం గా కలిశారు. పూలే జయంతి ఉత్సవాలకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. దానికి స్పందిం చిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పూలే జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు కమిటీ లో ఉన్న ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కె. క్రిష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, ఆడికె అర్జున్, బంగి శ్రీను, ఎం. మల్లికార్జున్ గౌడ్, పూలే జయంతి ఉత్సవాల కమిటీ ఉపాధ్యక్షులు ఎన్.రాధాక్రిష్ణ, కోశాధికారి పుంజాల శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ బుడిగెల బాబురావు, కొండల్ ముదిరాజ్, యాదన్న, శ్రీనివాస్ గౌడ్, రాపోలు సత్తయ్య, భిక్షపతి, జగదీశ్, బోయ రమేశ్, వేముల రమేశ్, వెంకటేశ్, మల్లేశ్ చారి. మజ్జిగ నర్సింహ్మ యాదవ్, చెరుకుల రవి, మామిల్ల మహేశ్, పుస్తకాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ ఎంపీలు



కేంద్ర ఆర్థిక మంత్రికి వినతి పత్రం అందచేస్తున్న ఎంపీ మల్లు రవి

## వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి 7వ వేతన సంవరణ సంఘం ఏరియర్స్ విడుదల చేయాలి

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన 7వ వేతన సవరణ సంఘం ఏరియర్స్ ను విడుదల చేయవలసిందిగా కోరుతు సోమవారం ఎంపీ ఈటెల రాజేందర్ నాయకత్వంలో బీజేపీ పార్లమెంటు సభ్యుల ప్రతినిధుల బృందం, కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి వేరువేరుగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలసి వినతి పత్రాలు అందజేశారు. ఇటీవల తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.విద్యాసాగర్ ఎంపి ఈటెల రాజేందర్ తో పాటు మల్లు రవి ని కలసి తమ సమస్యను చెప్పుకోవడంతో స్పందించిన ఈటెల రాజేందర్ ఎంపీలతో కలసి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కలసినట్లు, అదే సమయంలో మల్లు రవి కూడా కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ను కలిశారని డాక్టర్ బి.విద్యాసాగర్ తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బం ది యొక్క ఏడవ వేతన సవరణ సంఘం ఏరియర్స్ విషయంలో కేంద్రం నుంచి రావాల్సిన రూ. 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్గా రీలీజ్ చేయాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ని కలసిన వారిలో బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగేశ్ లు ఉన్నారు.

## పన్ను చెల్లించని వారు వారెంతవారైనా చర్యలు తప్పవు

**చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మురళికృష్ణ**

**ఫారెస్ట్ కార్యాలయాలకు తాళాలు వేసిన మున్సిపల్ అధికారులు**








ఆస్తి పన్ను చెల్లించని అటవీ కార్యాలయాలను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు


చెన్నూరు, మార్చి 24. (ప్రభాత ఉదయం): ఆస్థి పన్ను చెల్లించని వారెంతవారైనా మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ హెచ్చరించారు. సోమవారం చెన్నూరు మున్సిపల్ పరిధిలో గల ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి మున్సిపల్ సిబ్బందితో కలిసి పన్ను చెల్లించకపోవడంతో ఆయన తాళాలు వేశారు. దాదాపు 8 ఏళ్లుగా ఎఫ్డీవో కార్యాలయం 3లక్షల 43వేల రూపాయలు, ఎఫ్ఆర్వో కార్యాలయం 70వేలకు మేర ఆస్థి పన్ను కట్టకుండా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇటీవలే పన్ను చెల్లించాలని పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అధికారులు స్పందించలేదని, అందువల్లనే ఇరు కార్యాలయాలకు తళాలు వేసినట్లు ఆయన తెలిపారు. గత మున్సిపల్ అధికారుల అలసత్వం కారణంగానే ఇలాంటి మొండి బకాయిలు కోటి రూపాయలకు మేర మున్సిపాలిటీకి రావాల్సి ఉందని, మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా ఆస్థి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహించేవారిపై నిబంధనలకు అనుగుణంగానే చర్యలు చేపడుతున్నామని, కావున ప్రజలంతా సకాలంలో ఆస్థి పన్ను చెల్లించి తమకు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మురళీకృష్ణ పట్టణ వాసులను కోరారు.

## మజ్లిస్ నాయకుడు మహ్మద్ గౌస్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు





ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు ముస్లిమ్ సోదరులు





ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌తో పాటు ముస్లిమ్ నాయకులకు సన్మానం

బుద్వేల్, మార్చి 24(ప్రభాత ఉదయం) : సులేమాన్ నగర్ లో సోమవారం రాత్రి మజ్లిస్ నాయకుడు మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వందల సంఖ్యలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు మీర్జా రెహ్మత్ బేగ్, మజ్లీస్ నాయకులు నవాజుద్దీన్, మహమ్మద్ ముర్తుజా అలీ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్**

చెన్నూర్, మార్చి 24. (ప్రభాత ఉదయం): మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ, కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ కోరారు . సోమవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, కనీస అవగాహన లేకుండా ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో అతనిని ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుని ఆయన అక్రమాలను ప్రజల ముందు ఎండగడతామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అని, ఆయనకు చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఇంకొసారి కేసీఆర్ పై కానీ బీఆర్ఎస్ పార్టీ పైన కానీ నోరు జారితే ఖబడ్దార్ బండి సంజయ్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదనబోయిన కృష్ణ, బడికెల సంపత్, మాజీ ప్రజాప్రతినిధులు నవాజ్ షరీఫ్ , మంత్రి బాపు, మోతే తిరుపతి, రేవెల్లి మహేష్, సురేష్ రెడ్డి, జోడు శంకర్, నాయిని సతీష్, శ్రీను, జిలీల్, ఆశిష్, నయాబ్, ప్రశాంత్, అశోక్, బోగే భారతి, సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న జలమండలి అదికారులు, పుష్ప గిరి స్వచ్ఛంద సంస్థ సభ్యులు

## నీటిని పొదుపుగా వాడుకుందాం

**విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన జలమండలి అధికారులు**

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం): వేసవిలో నీటి సమస్యలు రాకుండ ఉండాలంటే నీటిని పొదుపుగా వాడుకోవాలని రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు ఖాజ జోహార్ అలీ, రేణుక లు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాల సం దర్భంగా పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి పొదుపు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నీటిని పొదుపుగా వాడుకుంటామని, మా ఇంటి పరిసరాలలో నివాసం ఉండే వారికి కూడా నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మనం త్రాగుతున్న నీరు చాలా దూరం నుంచి ఎంతో ఖర్చు చేసి తీసుకువస్తున్నామని వాటిని వృధా చేయకూడదన్నారు. ఇంటి బయట కడగడానికి, వాహనాలను కడగడానికి రక్షిత మంచినీటిని వాడకూడదన్నారు. పుష్పగిరి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు బి.పుష్పలీల మాట్లాడుతూ, నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారు తప్పని సరిగా ఇంటి పరిసరాలలో ఇంకుడు గుం తలు నిర్మించుకోవాలన్నారు. వర్షం నీరు ను భూగర్భంలోకి ఇంకించే విదంగా ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంతలను తిరిగి బాగు చేసుకోవాలని సూచించారు. రాబోయే తరాలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండ ఉండాలంటే భూ గర్భ జలాల న పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రమ, పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సోసైటీ నిర్వాహకులు ప్రశాంత్, యాదగిరి, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

## మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26వేల వేతనం అమలు చేయాలి

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం): జీహెచ్ఎంసీ లో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెం ట్ చేయాలని, అప్పటి వరకు నెల నెల రూ.26 వేల వేతనం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మ న్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ అనుబందం) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు సోమవారం సంఘం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లిం చాలని కోరారు. కార్మికులు పనిచేస్తు ప్రమాద వశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30వేలు ఇవ్వాలన్నారు. పండుగ సెలవుల తో పాటు అన్ని రకాల ప్రభుత్వ సెలవులను పారిశుధ్య కార్మికులకు వర్తింప చేయాలన్నారు. పనిచేస్తు ఎవరైన కార్మికులు మరణిస్తే వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు 60 సంవత్సరాలు సెబడినా అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒక సారి కిట్లు ఇస్తున్నారని, వాటిని రెండు సార్లకు పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే కార్మిక వర్గాలను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు ఎ.రాజు, ఎ.సాయిలు, నర్సింహ్మా, శ్రీకాంత్, నరేశ్, పెంటయ్య, అండాలు, కలమ్మ, శాంతమ్మ, మంగమ్మ, శివరాణి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్‌గా ఎం.వేణుగోపాల్



బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ ఎం.వేణు గోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఎం గా పనిచేసిన బద్రి నారాయణ ఎం జీబీఎస్ లో కార్గో కు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో ఆర్టీసీ కేంద్ర కార్యాలయంలో పనిచేసు న్న ఎం. వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో ఎస్టీఐ గా పనిచేస్తున్న సుశీల, మెకానికల్ ఇంజనీర్ నీలిమ, స్వరూప, డిప్యూటీ సూపరింటెండెం ట్ శేఖర్ రెడ్డి , రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో సిబ్బంది బదిలీపై వెళ్లిన బద్రి నారాయణ కు వీడ్కోలు పలికి బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ కు స్వాగతం పలికారు.


# చివరి ఆయకట్టుకు సాగునీరందించాలని ఆర్డీఎస్ రైతులు ధర్నా

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి24(ప్రభాత ఉదయం)చివరి ఆయకట్టుకు సాగునీరందక పంటలు ఎండుతుండటంతో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు సాగునీరు ఇచ్చి పంటలు కాపాడాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ముందు భైఠాయించి ధర్నా నిర్వహించారు. ఆర్డీఎస్ రైతుల నిరసనకు బీఆర్ఎస్, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీం ) పరిధిలో సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు, గత పదిహేను రోజులుగా సాగు నీరందక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో ఆర్డీఎస్ కు నీళ్లు వదలాలంటూ తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం ను కలిసి విన్నపించారని, ఇప్పటి వరకు ఆర్డీఎస్ కు చుక్క నీరు వదులలేదని రైతాంగం మండిపడారు. ప్రస్తుతం తుంగభద్ర నదిలో 15 టిఎంసిల నీళ్లు నిల్వ ఉన్నాయని 2 టిఎంసిలు నీటిని వదిలితే చివరి ఆయకట్టుకు సాగు నీరందే అవకాశం ఉందని రైతులు అధికారులను కోరారు. అనంతరం ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగు నీరందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, సీపీఐ ఆంజనేయులు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న రైతులు

# కర్ణాటక వాసి ఆత్మహత్య



## ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది



అమరచింత, మార్చి 24(ప్రభాత ఉదయం)జూరాల ప్రాజెక్టు పై నుంచి కృష్ణా నదిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అమరచింత ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కు చెందిన వామన్ రావు కుమారుడు సుజయ్ కులకర్ణి(25) హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం బైక్ పై జూరాల ప్రాజెక్టుకు చేరుకున్నాడు. శుక్రవారం రాత్రి డ్యాం 14ఫిల్లర్ వద్ద బైక్, ల్యాప్ టాప్ ను , ఇతర వస్తువులు వదిలేసి డ్యాంపై నుంచి నదిలోకి దుంకాడు. గమనించిన వాహనదారులు అమరచింత పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సురేష్ పర్యవేక్షణలో జాలర్లు నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం మృతదేహం తేలడంతో, మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు. కాగ మృతి చెందిన సుజయ్ కులకర్ణికి ఇటీవల వివాహం జరిగిందని, ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు.

# ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి24(ప్రభాత ఉదయం)ఐ.కె.పి, వి.ఓ.ఏ ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జరిగే చలో సేర్ప్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఐకెపి వి.ఓ.ఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి పిలుపు ఇచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీల్లో భాగంగా వి.ఓ.ఏ లకు నెలకు 20వేల వేతనం ఇస్తామని, విఓఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, అర్హులైన వీఓఏ లకు సీసీలుగా పదోన్నతులు కల్పిస్తామని తదితర అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చేస్తుందని నమ్మామని కానీ ప్రభుత్వం తమను మోసం చేసిందనీ విమర్శించారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మార్చి 25న అనగా మంగళవారం "హలో విఓఏ చలో హైదరాబాద్" పేరుతో సేర్ప్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని, జిల్లాలోని వీఓఏ లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ ఐకెపి వీఓఏ లు గ్రామస్థాయిలో అనేక రాజకీయ ఒత్తిడిలను ఎదుర్కొంటూ మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, కేటి దొడ్డి మండల అధ్యక్షుడు తిరుమలేష్, విఓఏ లు వెంకటరామయ్య, మహేందర్ , పురుషోత్తం, జావేద్, తదితరులు పాల్గొన్నారు.




# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ కె సిద్దప్ప

## ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి24(ప్రభాత ఉదయం)క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య%ఽ% ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ కె సిద్దప్ప అన్నారు. వరల్డ్ టీబీ డే సందర్భంగా సోమవారం గద్వాలలోని కృష్ణవేణి చౌరస్తాలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కె సిద్దప్ప జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పాతబస్టాండ్ రాజీవ్ చౌక్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న క్షయ వ్యాధిని నిర్మూలించాలని ప్ల కార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ లో డాక్టర్ ఎస్ కె సిద్దప్ప టీబీ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షయ వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారు దగ్గినా, తుమ్మినా గాలి ద్వారా ఇతరులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. నిరంతరంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, అలసట, రాత్రివేళ చెమట వంటివి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. అనంతరం టీబీ వ్యాధి తగ్గించడంలో కృషి చేసిన వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర, ఆర్ఎంఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు, డిఎంహెచ్ఓ సిబ్బంది, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల వైద్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ కాలేజ్ స్టాఫ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి



కొత్తకోట, మార్చి 24(ప్రభాత ఉదయం)పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాల్లో కొత్తకోట మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఆదివారం కురిసిన అకాల వర్షాలకు వనపర్తి జిల్లాలలో వివిధ గ్రామాలలో వరి పంటలకు జరిగిన నష్టం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఉదయం అయ గ్రామాలలోని వరి పంటను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను పరామర్శించారు. వనపర్తి జిల్లాలలో 554 ఎకరాలలో 294 మంది రైతులు వరి పంట నష్టపోయారు. పెద్దగూడెం, కడుకుంట్ల, రాజపేట, కృష్ణగిరి, కొత్తకోట మండలంలో రాణి పేట, సంకిరెడ్డి పల్లె, కానాయపల్లె, గణపురం మండలం సల్కలాపూర్, అప్పి రెడ్డి పల్లె, మల్కుమియన్ పల్లె, అల్లంయపల్లె, ఈ గ్రామాలలో వరి పంట భారీగా నష్టం జరిగినట్లు తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి కి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా ఇచ్చారు అని తెలియజేస్తున్నాను. చేతికి వచ్చిన పంటను రైతులు నష్టపోయారని, ఇది చాలా బాధాకరమని, వెంటనే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే నివేదిక ఇవ్వాలని రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశించారని తెలియజేశారు.

# అకాల వర్షాల వల్ల వివిధ ఉద్యాన పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి

## కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



సిద్దిపేట,మార్చి 24(ప్రభాత ఉదయం) అధిక వర్షం వల్ల నిలిచిన నీటిని వీలైనంత వరకు నీటిని 24 గంటలలోపు బయటకు పంపాలని,అదే విధంగా నీరు నిలిచి పోయే పరిస్థితులను నివారించడానికి ఎత్తైన కట్టలతో సరైన పారుదల సౌకర్యాన్ని అందించాలిని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు.గాలికి దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 20 గ్రా.కలిపి పేస్ట్ లాగ చేసి పూయాలి.తెగుళ్ళ వ్యాప్తికి అనుకూలంగ ఉ ఒడే కింద రాలిపోయిన పండ్లను సేకరించి దూరంగ వేసి నాశనం చేయాలని తెలిపారు.ప్రస్తుతం పక్షి కన్ను తెగులు వచ్చే అవకాశం ఉ ందని,నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 3 గ్రా.కలిపి పిచికారి చేయాలి.అదే విధంగా బాక్టీరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.కాబట్టి స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.5 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి,పండ్ల పరిమాణం పెరగడానికి ఒక లీటర్ నీటిలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా.కలిపి పిచికారి చేయాలి,పగుళ్ల రాకుండా ఉండటానికి ఒక లీటర్ నీటికి బొరాన్ 1.25 గ్రా.కలిపి పిచికారి చేయాలి,కాపర్ ఆక్సీ క్లోరైడ్,స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, కేఎన్%ూ%3,బోరాన్ నాలుగు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవచ్చు అని తెలిపారు.ప్రస్తుతం తడి వాతావరణం వల్ల పండు ఈగ గ్రుడ్లు పెట్టె అవకాశం ఉంది.నివారణకు మిథైల్ యూజీనాల్ (ఎర) ఉచ్చులను ఎకరానికి 10-20 అమర్చు కోవాలని సూచించారు. ఎగుమతిదారులు పండ్లను,పండ్ల సంచులతో కప్పినచో నాణ్యమైన పండ్లను పొందవచ్చు.. టమాట.. కాయలకు పగుళ్ల వచ్చే అవకాశం ఉంది.కనుక బొరాక్స్ ఒక లీటర్ నీటికి 2 నుండి 3 గ్రా. కలిపి పిచికారి చేయాలి.పూత దశలో ఉంటే,పూత రాలిపోకుండా ఉ ఒడటానికి ప్లానోఫిక్స్ ఒక మి.లీ.,4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు. సూక్ష్మపోషక మిశ్రమాన్ని ఒక లీటర్ నీటికి 5 గ్రా. కలిపి పిచికారి చేయాలి..

పసుపు.. వర్షాల వల్ల ఆరబెట్టిన పసుపు తడిసిపోయే ప్రమాదం ఉంది.అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ షీట్స్ ను కప్పడం ద్వారా దీనిని నివారించవచ్చని డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు.

# న్యాయవాది ఎర్రబాపు ఇశ్రాయేలు దారుణ హత్య

## తన ఇంట్లో అద్దె కుండే మహిళను వేదించవద్దన్నందుకు హత్య చేసిన దస్తగిరి అనే యువకుడు



ఎర్ర బాపు ఇశ్రాయేలు (న్యాయవాది)

సైదాబాద్, మార్చి 24(ప్రభాత ఉదయం) : ఐ ఎస్ సదన్ పరిధిలో నివాసం ఉ ఒడే కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ న్యాయవాది ఎర్ర బాపు ఇశ్రాయేలు ను ఓ ప్రయివేటు ఎలక్ట్రీషియన్ సోమవారం ఉదయం కత్తులతో పొడచి దారుణంగా హత్య చేశాడు. తన ఇంట్లో అద్దెకు ఉంటున్న మహిళ ను దస్తగిరి వేడిస్తుండగా, వద్దని నివారించినందుకు కక్ష పెంచుకున్న దస్తగిరి స్కూటీ పై వెళ్తున్న ఇశ్రాయేలు పై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు తెలిసింది.

**నేడు అంత్యక్రియలు :**

న్యాయవాది ఎర్ర బాపు ఇశ్రాయేలు అంత్య క్రియలు మంగళవారం వారి స్వ గ్రామమైన తుమ్మలూరు లో ఉ దయం 11 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

**పలువురి సంతాపం :**

ప్రజల మనిషి, న్యాయవాది ఎర్ర బాపు ఇశ్రాయేలు మరణం గురించి తెలుసుకున్న పలువురు దుఃఖ సాగరంలో మునిగి పోయారు. పది మందికి మేలు చేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న ఇశ్రాయేలు మరణం బాధాకరం అని బాలాపూర్ కు చెందిన సాయిలు అన్నారు. ఇశ్రాయేలు క్రైస్తవ సమాజానికి ఉపయోగ పడే వ్యక్తి అని అయన మరణం బాధాకరం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెల్లోషిప్ నాయకులు రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ జేపీ పాల్ లు అన్నారు. ఎర్ర బాపు ఇశ్రాయేలు మరణం పట్ల న్యాయవాదులు సంతాపం తెలిపారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు.



కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతున్న ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశీ చంద్ రెడ్డి

# బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలి

## ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్, మార్చి 24(ప్రభాత ఉదయం) బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశీచంద్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జియంఆర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాలన్ని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను హరిస్తుందని విమర్శించారు. పార్లమెంటులో విపక్షాలను మాట్లాడనీయకుండా అణచివేయడం ప్రజాస్వామ్యానికి హాని కలిగించే అంశమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదాలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ...కేంద్రం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో చేపట్టే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలను విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మహబూబ్ నగర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్ , ఎన్ పి వెంకటేష్ , ఏపీ మిథున్ రెడ్డి , సురేందర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి24(ప్రభాత ఉదయం)మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ... పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సాధికారత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని మరియు వారి యొక్క చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశ్రీశ్రీ సద్గురు స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను అందజేత

కేటిదొడ్డి, మార్చి24(ప్రభాత ఉదయం) శ్రీరామనవమి సందర్భంగా ఇర్కిచేడు గ్రామం లో శ్రీశ్రీశ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి వారి మఠం నందు నిర్వహించే,శ్రీ సద్గురు స్వామి వారి జాతర మహోత్సవానికి రావలసిందిగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంత నాయుడుకు ఇర్కిచేడు గ్రామస్తులు మరియు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి, ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్,లక్ష్మీ రెడ్డి,గోపాల్ గౌడ్,జయప్ప,వెంకటప్ప, లక్ష్మయ్య,నర్సప్ప, ఆంజనేయులు, కిష్టప్ప, జిందప్ప, నరసింహులు మరియు ఇర్కిచేడు గ్రామస్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ సంతోష్

## ప్రజావాణికి 38 ఫిర్యాదులు



గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 24(ప్రభాత ఉదయం) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608